# సీఎం కేసీఆర్‌తోనే పేదల సంక్షేమం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- కేతేపల్లి, కట్టంగూర్ మండలాల్లో ఎన్నికల ప్రచారం



రామన్నపేట: కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, అక్టోబర్ 27: సీఎం కేసీఆర్‌తోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాలినడకన తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేసారు. మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి కేసీఆర్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అధిక సంఖ్యలో భారీ ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్, సర్పంచులు జాల వెంకట్‌రెడ్డి, వంగూరి జయమ్మ, గోలి మంజులావేణుమాధవరెడ్డి పాల్గొన్నారు.

### నేడు చిట్యాలలో ఎమ్మెల్యే చిరుమర్తి ప్రచారం

చిట్యాల, అక్టోబర్ 27 : బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య శనివారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పెద్దకాపర్తిలో ఎన్నికల ప్రచారం అనంతరం చిట్యాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

### కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే హక్కు లేదు

కట్టంగూర్ : గతంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, నేడు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రజలను మోసం చేశాయని, ఆ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మండలంలోని చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం, కురుమర్తి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎన్నికలల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిందన్నారు. తొమ్మిదున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు మీకు సేవకుడిగా ఉంటానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, జడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, ఆయా గ్రామాల సర్పంచులు నంద్యాల చైతన్య నర్సిరెడ్డి, బోడ సరితాయాదగిరి, గుర్రం సైదులు, ఎంపీటీసీ బీరెల్లి రాజ్యలక్ష్మీప్రసాద్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుందారపు వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైద్దిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గద్దపాటి శంకర్, నాయకులు ఎడ్ల చిన రాములు, పొడిచేటి సైదులు, ఆవుల సైదులు, పాల్వాయి లింగారెడ్డి, గండమల్ల అంతయ్య పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్నేనిగూడెం మాజీ సర్పంచ్ రూపాని గంగయ్యతో పాటు వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాలకు చెందిన 30మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎడ్ల నరేందర్‌రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గంజి బాలమణి, గ్రామశాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, నర్ర నర్సింహ, కార్యదర్శులు పిట్ట మహేందర్‌రెడ్డి, గంగాదేవి జంగయ్య, ధర్నె భాస్కర్ పాల్గొన్నారు.

# మరో అవకాశమివ్వండి.. రెట్టింపు అభివృద్ధి చేస్తా

- తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్ కుమార్
- శాలిగౌరారం మండలంలో ఎన్నికల ప్రచారం



శాలిగౌరారం: బైరవునిబండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, అక్టోబర్ 27 : నియోజకవర్గంలో పదేండ్ల తన పదవి కాలంలో పంచాయితీలు, కొట్లాటలకు తావు లేకుండా కేవలం అభివృద్ధికి మాత్రమే అధిక ప్రాధాన్యతనిచ్చామని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఎనలేని అభివృద్ధి చేశాను, మరోసారి ఆశీర్వదిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని బైరవునిబండ, తక్కెళ్లపహాడ్, ఎన్‌జీ కొత్తపెల్లి, రామాంజపురం, ఉప్పలంచ, మనిమద్దె, గురజాల గ్రామాల్లో మండల స్థాయి నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించి తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మూడోసారి తుంగతుర్తి అసెంబ్లీ స్థానం నుంచి సీఎం కేసీఆర్ మరో అవకాశం కల్పించారని, మీ అందరి ఆశీర్వాదం తనపై ఉండాలని ప్రజలను అభ్యర్థించారు.

### అడగడుగునా అపూర్వ స్వాగతం

ముందుగా ఎమ్మెల్యే కిశోర్ కుమార్ బైరవునిబండ గంగా భవాని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి తన ప్రచార రథాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ప్రజలు అడుగడుగనా అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు మంగళాహారతులు, కోలాట బృందాలచే స్వాగతం పలుకగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు మద్దతు పలికారు. రాత్రి వరకు ప్రచారం జోరుగా సాగింది. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, వైస్ ఎంపీపీ కందుల అనిత, చాడ హతీశ్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, కట్టా వెంకట్‌రెడ్డి, తాళ్లూరి మురళి, మామిడి సర్వయ్య, కంబాలపల్లి కృష్ణ, నూక కిరణ్‌కుమార్ యాదవ్, గంట శంకర్, జెర్రిపోతుల చంద్రమౌళి గౌడ్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు కల్లూరి నాగరాజుగౌడ్, జటంగి శంకర్, కొత్త శంకర్‌రెడ్డి, శేఖర్‌బాబు, ఏమిరెడ్డి నర్సిరెడ్డి, కొన్‌రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బండారు మల్లయ్య, వేల్పుల నరేందర్, భూపతి ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



తక్కెళ్లపహాడ్‌లో స్వాగతం పలుకుతున్న కోలాటం బృందం

# నోడల్ అధికారులు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

- నకిరేకల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్

నకిరేకల్, అక్టోబర్ 27 : ఎన్నికలలో నోడల్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్, నకిరేకల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు రెండ్రోజుల శిక్షణను ఆయన ప్రారంభించి సూచనలు చేశారు. ఎన్నికల విధులకు తప్పనిసరిగా హాజరుకావాలని, లేనిపక్షంలో కలెక్టర్ నుంచి అనుమతి పొందాలని వారికి సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ గుగులోతు ప్రసాద్ నాయక్, ఎంపీడీఓలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.




నకిరేకల్ : ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్

## చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

- పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి



రామన్నపేట :సర్నేనిగూడెంలో ఎన్నికైన బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యులు

రామన్నపేట, అక్టోబర్27: బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి అన్నారు. మండలంలోని సర్నేనిగూడెం గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ బూత్ కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ వెళ్లి వివరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. కార్యకర్తలు కల్సికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్నెరాణి, గ్రామశాఖ అధ్యక్షుడు నర్ర నర్సింహ, కార్యదర్శి గంగాదేవి జంగయ్య, ధర్నె భాస్కర్, కాసర్ల సత్యవర్ధన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, నకిరేకంటి నర్సింహ, దర్శన్, నకిరేకంటి కుమార్, రమేశ్, రూపాని వెంకటేశం, రూపాని గంగయ్య పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి

రామగిరి, అక్టోబర్ 27 : సమాజంలో ఓటు విలువైందని ప్రతి ఒక్కరూ ఓటూ వినియోగించుకోవాలని జలసాధన సమితి వ్యవస్థాపకుడు దుశ్చర్ల సత్యనారాయణ అన్నారు. 'ఓటు విలువ, ఓటును అమ్ముకుంటే మీ బిడ్డల భవిష్యత్తు అమ్ముకున్నట్లే' అనే నినాదంతో శుక్రవారం ఎన్‌జీ కళాశాల నల్లగొండ –నార్కట్‌పల్లి రహదారి వెంట పలువురికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌జీ కళాశాల వాకర్స్ అసోసియేషన్, సమాచార హక్కు పరిరక్షణ సమితి నిర్వాహకులు గోవిందు శ్రీధర్, డాక్టర్ ఏసీహెచ్‌పుల్లారావు, పసల శౌరయ్య, ఎంవీ గోనారెడ్డి, బండమీది అంజయ్య, బొమ్మరబోయిన కేశవులు, సరళ పాల్గొన్నారు.

# క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకే ఐసీటీ టోర్నమెంట్

- ఎంజీయూ రిజిస్ట్రార్ టి.కృష్ణారావు
- ఐటీసీ పోటీలు ప్రారంభం

రామగిరి, అక్టోబర్ 27: విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాల వెలికితీసిందుకు ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్(ఐసీటీ) నిర్వహిస్తున్నట్లు ఎంజీయూ రిజిస్ట్రార్ టి.కృష్ణారావు తెలిపారు. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు, డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి జనవరి 8, 2024 వరకు 20 అంశాల్లో నిర్వహించే పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంజీయూ విద్యార్థులు గతేడాది జాతీయ స్థాయిలో రాణించి ఎంజీయూ కీర్తి చాటారని అదే స్ఫూర్తిని ఈ ఏడాది కొనసాగించి సత్తా చాటాలన్నారు. స్పోర్ట్స్‌బోర్డు కార్యదర్శి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఐసీటీ పోటీల్లో విజేతలు నవంబర్‌లో వెస్ట్ జోన్‌లో పురుషులకు నవంబర్ 2 నుంచి 5 వరకు, మహిళలకు నవంబర్ 6నుంచి 9 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం ఎంజీయూ అనుబంధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సహంగా పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి, ఎంజీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.మురళి, ఎన్‌జీ కళాశాల పీడీ కడారి మల్లేశ్ పాల్గొన్నారు.

### త్వైకాండో ఎంజీయూ టీమ్‌కు ఎంపికైన విద్యార్థులు వీరే...

- అండర్ 46 కిలోల విభాగంలో ఎ సరయూ– ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ
- అండర్ 49 కిలోల విభాగంలో ఆర్.జయంతి – డాక్టర్ ఎంఎంఆర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల–చౌటుప్పల్
- అండర్ 53 కిలోల విభాగంలో జి.మేఘన, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల– నల్లగొండ
- 57 కిలోల విభాగంలో కె.అమూల్య 62 కిలోల విభాగంలో ఎం.సుశిమిత టీఎస్‌డబ్ల్యూఆర్ఏఎఫ్‌టీడీసీ భువనగిరి

### పురుషుల విభాగంలో..

- 54 కిలోల విభాగంలో ఎం.రుషికేశ్, మాతృశ్రీ డీసీ– చౌటుప్పల్
- 58,63 కిలోల విభాగాల్లో కె.సంపత్‌కుమార్– ఎన్‌జీ కళాశాల– నల్లగొండ
- 68 కిలోల బి.హేమంత్‌కుమార్– శ్రీగాయత్రి డీసీ – చౌటుప్పల్
- 74 కిలోల బి.అనిల్‌కుమార్ , మాతృశ్రీ డీసీ చౌటుప్పల్
- 80 కిలోల ఎ.వెంకటేశ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల – హాలియా
- 87కిలోల డి.భాను – శ్రీకృష్ణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల–హాలియా
- 87 కిలోల ఎస్.కె. అనీస్ – ఎన్‌జీ కళాశాల నల్లగొండ